ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత బుధవారం గరిష్ఠం : 33.0 కనిష్ఠం : 25.0

ANDHRAJYOTHY

3



అనంతపురం

జిల్లా వార్తలు

గురువారం 29 మే 2025

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల	:9985411608
తాడిపత్రి,	: 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ,	: 9985411657,
కళ్యాణదుర్గం,	:9701120019,
రాయదుర్గం,	: 9000406723,

పీసీఎమ్: 9985411154



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ శివనారాయణ శర్మ, డీఆర్వో మలోల, ఆర్డీఓ కేశవనాయుడు

సుపరిపాలన అందించిన మహానేత ఎన్టీఆర్

● కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రశంస ● కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

అనంతపురం టౌన్, మే28 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత మాజీ సీఎం నందమూరి తారకరామారావు అని కలెక్టర్ వినోద్‌కుమార్ కొనియాడారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బుధవారం తొలిసారిగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కలెక్టర్, జేసీ శివ నారాయణ శర్మ, డీఆర్వో మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, అభిమానులు ఘనంగా నివా ళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతి కీర్తిని ప్రపం చానికి చాటి చెప్పారన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ప్రజామన్ననలు పొంది ఆదర్శ మూర్తిగా నిలిచిపోయారన్నారు. అలాంటి మహనీయుడు ఉమ్మడి అనంత జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహించడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. అనంతరం



హాజరైన అధికారులు, అభిమానులు

చిన్నారులు నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో అధికారులు మల్లికార్జునుడు, సలీం బాషా, ఉమామహేశ్వరమ్మ, తిమ్మప్ప, ఖుష్బూకొరారి, రామాంజనేయులు, రామసుబ్బా రెడ్డి, రాజగోపాల్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.



గూగూడు కుళ్లాయిస్వామిని దర్శించుకున్న జస్టిస్ నారాయణ నాయక్



కుళ్లాయిస్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నారాయణ నాయక్

నార్పల, మే 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూగూడు క్షేత్రంలో కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామిని తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నారా యణ నాయక్ బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అర్చ కులు, ముజావర్లు న్యాయ మూర్తి కుటుంబం పేరిట ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం తీర్థప్రసాదా లను అందజేసి, ఆశీర్వదిం చారు. ఆలయాల విశిష్టతను న్యాయమూర్తికి వివరించారు.

న్యాయాధికారి బంగ్లా ప్రహరీని ఢీ కొట్టిన కారు



అనంతపురం క్రైం, మే 28(ఆంధ్రజ్యోతి): నగరంలో న్యాయాధికారి బంగ్లా ప్రహరీని బుధవారం రాత్రి ఓ కారు ఢీ కొంది. రాత్రి 11గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. కోర్టు రోడ్డు ప్రారంభంలో ప్రభుత్వాసుపత్రి వైపు నుంచి వేగంగా వచ్చిన మహీంద్రా థార్ కారు ప్రహరీని ఢీ కొంది. దీంతో గోడ భాగం మొత్తం చీలి కారు సగభాగం లోపలివరకు వెళ్లింది. ఎవరో సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసినట్లు వాహనంపై ఉన్న పూలదండ సూచిస్తోంది. మద్యం మత్తులో కారును వేగంగా నడుపుతూ అదుపుతప్పి ప్రహరీని ఢీ కొన్నట్లు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వారు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలిసిన వెంటనే టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. టూటౌన్ పోలీసులు సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

దళిత రైతులపై వైసీపీ కక్ష..!

● రీసర్వేలో భూమి తొలగింపు

● ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

విడపనకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో చేసిన అరాచకా లు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలన్న కార ణంతో రీసర్వేలో ఐదుగురు దళిత రైతుల భూములను రికార్డుల నుంచి తొలగించారు. మండలంలోని హావళిగి గ్రామంలో భూమిని రీసర్వే చేయిం చారు. అప్పటి వైసీపీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు తమ భూము లను రికార్డుల నుంచి తొలగించారని ఎస్సీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. 2003-2004లో హావళిగి గ్రామంలో 60 మంది ఎస్సీలకు ఎస్సీ కార్పొ రేషన్ ద్వారా ఒక్కొక్కరికి ఎకరం పొలాన్ని కొనుగోలు చేసి రిజిష్టర్ చేయించి ఇచ్చారు. ఆ వెంటనే పట్టాదారు పాస్‌బుక్‌లు ఇచ్చారు. అప్పటి నుంచి ఎస్సీలే ఆ భూములను సాగు చేసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో రీసర్వేతో టీడీపీ కార్యకర్తలైన ఐదుగురు దళితుల భూములను రికార్డుల నుంచి తొలగించారు. ఆన్‌లైన్‌లో భూమి లేదంటూ చూపుతున్నారు. వన్‌బీ లు, అడంగల్ రాకుండా చేశారు. ఈ విషయమై కలెక్టర్ కార్యాలయంలో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని ఎస్సీ మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యా



ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకం



దు చేసి వచ్చిన తరువాత విడపనకల్లు కార్యాలయ అధికారులు తమ చేత సంతకాలు చేయించుకుని సమస్య పరిష్కారమయిందంటూ జిల్లా అధి కారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన దళిత రైతులు దుర్గమ్మ, చిన్న హనుమక్క, లక్ష్మక్క, సుంకమ్మ, అంజినయ్య తమ భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించి వన్‌బీ, అడంగల్ వచ్చేలా చూడాలని కోరుతున్నారు. ఐదుగురు రైతులు ఒక్కొక్కరు రూ. 5వేలు ప్రకారం ఇస్తేనే ఆన్‌లైన్‌లో ఎక్కిస్తామంటున్నారని.. ఎస్సీ మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు సంవత్సరాల నుంచి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని వాపోతున్నారు.

అధికారులు పట్టించుకోలేదు



నాకు 2003-04లో అప్పటి టీడీపీ ప్రభుత్వం భూ కొను గోలు పథకం కింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎకరం భూమి ని కొనుగోలు చేసి ఇచ్చింది. పాస్‌బుక్ కూడా ఉంది. సాగు లో మేమే ఉన్నాం. వైసీపీ ప్రభుత్వంలో భూముల రీ సర్వే పేరుతో మాపై కక్షగట్టి రికార్డుల నుంచి తొలగించారు. మూడు సంవత్సరాల నుంచి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. **- దుర్గమ్మ, ఎస్సీ మహిళా రైతు, హావళిగి**

విచారించి.. న్యాయం చేస్తాం..



హావళిగి రైతుల సమస్య గురించి విచా రిస్తాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూము లను కొనుగోలు చేసి వారికి ఇచ్చినట్లు తె లితే భూములపై హక్కు కల్పిస్తాం. ఆన్‌లైన్ లో నమోదు చేసి, వన్ బి, అడంగల్ ఇ స్తాం. రెవెన్యూ సిబ్బందికి బాధితులు లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు.

- చంద్రశేఖరయ్య, తహసీల్దారు

కిడ్నాపా..? అరెస్టా..?

● దుమారం రేపుతున్న 'రత్నాకరం' భూవివాదాలు

● ఎనిమిది రోజులుగా కనిపించని సత్యనారాయణ రాజు

● ప్రైవేటు వ్యక్తులు.. పోలీసుల అదుపులో సెటిల్‌మెంట్లు..?

5

అనంతలో ముగ్గురు పిల్లలు అదృశ్యం

డోన్‌లో ప్రత్యక్షం... పిలుచుకొచ్చిన పోలీసులు

శింగనమలపై ఇంత నిర్లక్ష్యమా?

జాతీయ రహదారిపై యూటర్న్ ఏర్పాటు చేయకపోతే ఎలా?

ప్రయాణికులు, శింగనమలవాసుల ఆందోళన

అనంతపురం-అమరావతి రహదారి దిగ్బంధం



జాతీయ రహదారిపై బైఠాయించిన ఆందోళనకారులు

శింగనమల, మే 28(ఆంధ్రజ్యోతి): అనంతపురం-అమరావతి జాతీయ రహ దారి 544డి నుంచి శింగనమల వెళ్లేందుకు యూటర్న్ ఏర్పాటు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారంటూ నియోజకవర్గ కేంద్రం వాసులు, ప్రయాణికులు ఆందోళనకు దిగారు. మరువకొమ్మ వద్ద బుధవారం 40 నిముషాలపాటు జాతీయ రహదారిని దిగ్బంధించారు. అర కిలోమీటరు ముందుకెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోందని వారు వాపోయారు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి దాపురించిందని ఆవేదన చెందారు. రహదారి దిగ్బం ధంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సీఐ కౌలుట్లయ్య ఆందో ళనకారుల వద్దకు చేరుకుని, వారితో మాట్లాడారు. యూటర్న్‌పై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



గౌరీ థియేటర్ కాంప్లెక్స్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ కేశవనాయుడు

థియేటర్ల తనిఖీ

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పరిశీలన

● కనిపించని పరిశుభ్రత.. సౌకర్యాలు

● అనంతలో అనుమతిలేని గౌరీ కాంప్లెక్స్

● ఆగ్రహం వ్యక్తం చేసిన రెవెన్యూ అధికారులు

5

రూ.10 లక్షల విరాళం

అనంతపురం అర్బన్, మే 28(ఆంధ్రజ్యోతి): మహా నాడును పురస్కరించుకొని టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం తెలుగు దేశం పార్టీకి రూ.10 లక్షల విరాళం అందించారు. కడపలో జరుగుతున్న మహానా డులో బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబుకు వేదికపై రూ.10 లక్షల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యంను అభినం దించారు.



సీఎం చంద్రబాబుకు రూ.10 లక్షల చెక్కును అందజేస్తున్న ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.

ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం. 1) మెసర్స్ శ్రీ నాగమణి పవర్ లూమ్స్, డోర్ నం. 27-7-107, లక్ష్మీ నగర్, ముద్దిరెడ్డి పల్లి, హిందూపురం, అనంతపురం జిల్లా - 515201, నం. 2) శ్రీమతి బి. నాగమణి, భర్త బి. నాగేంద్ర, డోర్ నం. 27-7-107, లక్ష్మీ నగర్, ముద్దిరెడ్డి పల్లి, హిందూపురం, అనంతపురం జిల్లా-515201, నం. 3)శ్రీ బి. నాగేంద్ర, తండ్రి సోమన్న, డోర్ నం. 27-7-107, లక్ష్మీ నగర్, ముద్దిరెడ్డి పల్లి, హిందూపురం, అనంతపురం జిల్లా-515201. వారి నుండి 25.05.2025 నాటికి రూ.13,98,103/- (రూపాయలు పదమూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఒక వంద మూడు మాత్రమే) మరియు 26.05.2025 నుండి దార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయి రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

(శ్రీ బి. నాగేంద్ర, తండ్రి సోమన్నకు చెందిన ఆస్తి)

అనంతపురం జిల్లా, హిందూపురం రిజిస్ట్రేషన్ జిల్లా & సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలో మున్సిపల్ ఏరియా కొట్నూరు గ్రామం, ముద్దిరెడ్డిపల్లి, డి.నం. 27-6-209-ఎ1 & ఎ2లో గల ఆస్తి. బాబు: ప్రభుత్వ మెట్ట, సర్వే నం. ఎల్: 187-5, ఎ.లు-సెంట్లు: 1-15 పైకి, ఎ.లు-సెంట్లు: 0-95 పైకి, ఎ.లు-సెంట్లు: 0-05 పైకి. కొలతలు: తూర్పు నుండి పశ్చిమం: 44అ.లు లేదా13.411 మీ.లు.ఉత్తరం నుండి దక్షిణం: 50అ.లు లేదా15.24మీ.లు.అనగా.,244.44చ.గ.లు విస్తీర్ణ ఖాళీ స్థలం. సరిహద్దులు: తూర్పు:ఇదే స.నం.లో నారాయణరెడ్డి ఇల్లు, పశ్చిమం: ఇదే స.నం.లో నారాయణరెడ్డి ఖాళీ స్థలం. ఉత్తరం: 15అ.ల వెడల్పు రోడ్, దక్షిణం: ఎం.నర్సింహారెడ్డి ఇల్లు. సరిహద్దులతో ఆస్తి: మెత్తం విస్తీర్ణ స్థలం:244.44చ.గ.లు.దానిపై నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌తో పాటు.

రిజర్వు ధర: రూ. 76,00,000/-

(రూపాయలు డెబ్బై ఆరు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
07-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపూర్ శాఖ, 1-3-2బి, ఎస్‌వీఆర్ కాంప్లెక్స్, పెనుకొండ రోడ్, హిందూపూర్, అనంతపురం,ఆంధ్రప్రదేశ్-515201, టెలిఫోన్ నం. 08556-221223, సెల్ నం. 9393919220

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హిందూపూర్‌శాఖ, 1-3-2బి, ఎస్‌వీఆర్ కాంప్లెక్స్, పెనుకొండ రోడ్, హిందూపూర్, అనంతపురం,ఆంధ్రప్రదేశ్-515201,వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08556-221223, సెల్ నం. 9393919220లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 27.05.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287

టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఉపాధి బకాయిలు

రూ.46 కోట్లు..!

ఆరు వారాలుగా కూలీలకు అందని బిల్లులు

పనులకు వెళ్లడానికి ఆసక్తి చూపని వైనం

భారంగా కుటుంబ పోషణ



చెన్నేకొత్తపల్లిలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు

చెన్నేకొత్తపల్లి/మడకశిర, మే 28(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కూలీలకు నెలలుగా బిల్లుల చెల్లింపులు ఆగిపోయాయి. దీంతో శ్రీసత్య సాయి జిల్లాలో రూ.46 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. పనులు చేసిన కూలీలు వేతనాల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కాన్ని అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో పనులు కల్పిస్తున్నా.. బిల్లుల చెల్లిం పులో తీవ్ర జాప్యం అవుతోంది. కూలీల (మిగతా 4లో..)

బాబుతో సీమ వెనుకబాటు దూరం

మహానాడులో ప్రభుత్వ విప్ కాలవ



రాయదుర్గం, మే 28(ఆంధ్రజ్యోతి): రాయలసీమ వెనుకబాటుతనాన్ని సమూలంగా రూపుమాప డానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. కడపలో జరుగు తున్న మహానాడులో బుధవారం ఆయన అభివృద్ధి వికేంద్రీకరణ, వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ అనే అంశాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా పథకం కర్నూలు, అనంతపురం జిల్లాలకు దివంగత ఎన్టీఆర్ అందించిన వరం అన్నారు. ఆ ఫలితాలు చంద్ర బాబు హయాంలో 2014-19 మధ్య కాలంలో చూశామ న్నారు. జూలై 10న 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో 12 పంపు లను మల్యాల నుంచి ఆన్ చేసి కృష్ణా జలాలను కరువుపీడిత జిల్లాలైన అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు అందిస్తా మన్నారు. ఓర్వకల్లు నుంచి లేపాక్షి వరకు ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి, డిఫెన్స్ పరిశ్రమను అనంతపురం జిల్లాలో స్థాపించడా నికి శ్రమిస్తున్నారన్నారు. పిచ్చుకలు కూడా తిరగని ప్రాంతానికి కియ కార్ల పరిశ్రమను తీసుకురావడంలో చంద్రబాబు దూర దృష్టి, పట్టుదలను గుర్తించాలన్నారు. అడుగడుగునా రాయలసీ మను అభివృద్ధి చేస్తూ సంపద తయారీ కేంద్రంగా మారుస్తున్నారని కొనియాడారు. అభివృద్ధి వికేంద్రీక రణలో భాగంగా పల్లెల్లో ప్రగతి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాయలసీమ ఒక ప్పుడు ముఠాకక్షలకు నిలయమన్నారు. అటువంటి ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ఆగిపోయిన డ్రిప్ మళ్లీ ప్రాణం పోసుకుంటోందన్నారు. రాయ లసీమను ఉద్యాన క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నారన్నా రు. యువగళం పాద యాత్ర డిక్లరేషన్‌లో భాగంగా హంద్రీనీవాకు రూ. 3700 కోట్లు కేటాయించి 216 కి.మీ.లలో కాలువ వెడల్పు చేయడంతో పాటు గాలేరు, నగరి, హంద్రీనీవా సంపూర్ణ ఫలితాలు ఇస్తే రాయలసీమ సస్యశ్యామల మవుతుందన్నారు. నదుల అనుసంధానంతో పోలవరం, బనక చర్ల సాకారమైతే రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే అవకాశం వస్తుందన్నారు. తనను తాను పోషించు కుంటూ రాష్ట్రానికి అత్యధిక ఆదాయానిచ్చే శక్తిగా అమరావతి రూపాంతరం చెందుతుందన్నారు. వర్షాకాలంలోనే నీళ్లు ఉండని అనంతపురం జిల్లాలో ఎండాకాలంలో కూడా నీరు ఉండేలా చేసిన విజనరీ లీడర్ చంద్రబాబు అని కొనియాడారు.



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు



వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి, పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం



మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి..





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు





నోరూరించే వంటలు రెడీ...



మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ



అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు



మేము విజిలేస్తే...



కార్యకర్తల ఉత్సాహం..



రక్తదానం చేస్తున్న కార్యకర్తలు



పోలీసు తనిఖీలు

ఉపాధి బకాయిలు రూ.46 కోట్లు..!

(3వ పేజీ తరువాయి)

సంఖ్యను పెంచాలని అధికారులు లక్ష్యాన్ని నిర్దేశిస్తున్నారే తప్ప.. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. చాలావరకు కరువు మండలాల్లో ఉపాధి పథకం కూలీలకు ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో పెద్దఎత్తున పనులు చేసినా నెలల తరబడి బిల్లులు నిలిచిపోవడం కూలీలకు తీవ్ర నిరాశ మిగుల్చుతోంది.

ప్రభుత్వం ఆదుకోవాలి

-వెంకటరమణ, హెచ్‌టీ హళ్లి



ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసి ఆరు వారాలైంది. ఇంతవరకూ కూలి డబ్బులు ఖాతాలోకి జమకాలేదు. ఇంతకు మునుపు వారానికి, రెండు వారాలకు బిల్లులు ఖాతాలోకి జమ చేసేవారు. ఇప్పుడు బిల్లులు రాకపోవడంతో జీవనానికి ఇబ్బంది పడాల్సివస్తోంది. పనులు చేసేచోట వసతులు లేవు. ప్రభుత్వం ఉపాధి కూలీలను ఆదుకోవాలి.

రూ.కోట్లలో ఆగిపోయిన చెల్లింపులు..

శ్రీసత్యసాయి జిల్లాలోని మొత్తం 32 మండలాల్లో ఈ ఏడాది ఏప్రిల్ మూడో వారం నుంచి ఇప్పటివరకు ఉపాధి హామీ కింద పలు రకాల పనులు చేశారు. ఇందుకు సంబంధించి రూ.46 కోట్ల బిల్లుల చెల్లింపులు ఆగిపోయాయి. వేతనాలు అందక చాలామంది కూలీలు పనులకు వెళ్లడానికి ముఖం చాటేసే పరిస్థితి నెలకొంది. ఉపాధి పనులు మొదలైన ప్రారంభంలో ఉన్న కూలీల సంఖ్య మే నెల వచ్చేసరికి తగ్గుతోందని సంబంధిత అధికారులే చెబుతున్నారు. బిల్లులు చెల్లించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.

ఆరువారాల నుంచి..

మడకశిర నియోజకవర్గంలో ఈఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకూ చేసిన ఉపాధి పనులకు బిల్లులు రాలేదని కూలీలు వాపోతున్నారు. మడకశిర క్లస్టర్ పరిధిలోని కూలీలకు రూ.5కోట్ల దాకా బిల్లులు చెల్లించాల్సి ఉన్నట్లు సమాచారం. ప్రతిరోజూ 11వేల మంది కూలీల పనులకు వస్తున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. పనులు చేసే చోట కనీస సౌకర్యాలు లేవని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన పనులకు బిల్లుల రాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని కూలీలు వాపోతున్నారు. ఈనేపథ్యంలో మళ్లీ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

ఇలాగైతే పనులకు వెళ్లం..



వారాలకొద్దీ బిల్లులు ఇవ్వకపోతే ఏం చేయాలి? అదిగో.. ఇదిగో.. బిల్లులు వస్తాయని చెబుతూ అధికారులు పనులు చేయిస్తున్నారు. బిల్లులు మాత్రం పడటం లేదు. ఇలాగైతే పనులకు వెళ్లం.

- ఓబులమ్మ, కూలీ, మాల్యవంతం

బిల్లులు వెంటనే ఇవ్వాలి



పనులు చేసినా ఇంతవరకు బిల్లులు రాలేదు. రోజూ క్రమం తప్పకుండా పనులకు వెళ్తున్నాం. బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే బిల్లులు ఇవ్వాలి.

- చెన్నకేశవులు, ఉపాధి కూలీ, చెన్నేకొత్తపల్లి

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



పనులు చేసినా బిల్లులు ఇవ్వడంలేదు. వేరే పనులకు వెళ్దామంటే దొరకడంలేదు. గత్యంతరంలేక ఉపాధి పనులకే వెళ్తున్నాం. బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం.

-సాకే సుబ్బరాయుడు, కనగానపల్లి



మడకశిర ప్రాంతంలో ఉపాధి పథకం ద్వారా పనులు చేస్తున్న కూలీలు

రూ.46 కోట్లు చెల్లించాలి

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన కూలీలకు ఆరు వారాలకు సంబంధించి బిల్లులు చెల్లించాల్సి ఉంది. జిల్లాలో 2.5 లక్షల మంది కూలీలకు రూ.46 కోట్లు బిల్లులు చెల్లించాలి. త్వరలోనే పనులు చేసిన కూలీలందరికీ బిల్లులు వారి ఖాతాలోకి జమ అవుతాయి.

-విజయేంద్రప్రసాద్, పీడీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్

వ్యవసాయ మంత్ర పరికరాలు..!

- సబ్సిడీ యంత్రాల్లో కంపెనీల మాయాజాలం
- ధరలు పెంచేసిన వైనం
- మార్కెట్ ధరల కన్నా అధికం
- రాయితీ ఇచ్చినా ప్రయోజనం లేదంటున్న రైతులు
- పరికరాలకు స్పందన అంతంతే..

రోటావేటర్ ధరను ప్రభుత్వం రూ.80 వేల నుంచి రూ.1.50లక్షల వరకు మార్గదర్శకాల్లో పేర్కొంది. దీనిపై రైతుకు రూ.50 వేల వరకు సబ్సిడీ వర్తిస్తుంది. రాయితీ పోనూ రైతు చెల్లించే మొత్తం కలుపుకుంటే ఈ ధర బయట మార్కెట్ కన్నా రూ.30 వేలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో రైతులు సబ్సిడీ వచ్చినా.. చెల్లించే మొత్తం దాదాపు బయటి ధరకు సమానంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.

ట్రాక్టర్ కల్టివేటర్ ధరను రూ.43 వేలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో సబ్సిడి పోనూ రైతు రూ.21 వేలకు చెల్లించాల్సి ఉంటుంది. బహిరంగ మార్కెట్లో వీటిని తూకం బట్టి ఇస్తారనీ, ఇది అంత ధర ఉండదనేది రైతుల అభిప్రాయం.

బ్యాటరీ స్ప్రేయర్ ప్రభుత్వ ధర రూ.26 వేలు ఉండగా.. రూ.10వేలు సబ్సిడీ పోనూ రైతులు రూ.16 వేలు డీడీ ద్వారా జమ చేయాలి. ఇదే బహిరంగ మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ.5వేల వరకు తక్కువగా ఉంటుందని అంటున్నారు. దీనిని ఎక్కువగా చూపించి కంపెనీలు రైతులకు దగా చేస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



బొమ్మనహాళ్, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ యంత్ర పరికరాల ధరల్లో కంపెనీలు మాయాజాలం ప్రదర్శిస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సబ్సిడీకి అనుగుణంగా ధరలు పెంచేసి దగా చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. సబ్సిడీపోనూ రైతు చెల్లించే ధర.. బయటి మార్కెట్ రేటుకు దాదాపు సమానంగా ఉంటున్నట్లు వారు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రయోజనం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈనేపథ్యంలో వ్యవసాయ యంత్ర పరికరాలు తీసుకునేందుకు ఆసక్తి చూపట్లేదు. వెరసి.. నిర్దేశిత లక్ష్యం అధిగమించేందుకు ఆపసోపాలు పడుతున్నారు. పదేపదే గడువు పొడిగిస్తున్నా.. రైతులు ఆసక్తి చూపట్లేదు. పరికరాల ధరలపై కంపెనీలతో ప్రభుత్వం చర్చించి, తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

పదేపదే పొడిగించినా..

పంటల సాగులో కూలీల ఖర్చు తగ్గించేందుకు రైతులకు యాంత్రీకరణ పరికరాలను ప్రభుత్వం అందజేస్తోంది. ఐదెకరాల కన్నా తక్కువ ఉన్న రైతులకు వాటిని ప్రభుత్వం అందజేస్తుంది. సాధారణంగా సబ్సిడీ పరికరాల కోసం రైతాంగం నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు రావాల్సి ఉంది. అనూహ్యంగా ఈసారి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికే అధికారులు తంటాలు పడుతున్నారు. బొమ్మనహాళ్ మండలానికి 23 పరికరాలు మంజూరయ్యాయి. 12 స్ప్రేయర్లు, 2 రోటావేటర్లు, 5 బ్యాటరీ స్ప్రేయర్లు, 4 ట్రాక్టర్లు రైతులు తీసుకున్నారు. తొలిసారి మంజూరు చేసిన వాటిని మాత్రం తీసుకున్నారు. తర్వాత ఎవరూ దరఖాస్తు చేసుకోలేదు. వ్యవసాయ పరికరం ధరను బట్టి ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు సబ్సిడీ వర్తింపజేస్తుంది. ఇక్కడే సదరు యంత్రాలను సరఫరా చేసే కంపెనీలు మాయాజాలం చేస్తున్నట్లు తెలుస్తోంది. సబ్సిడీ మొత్తం పోనూ రైతు చెల్లించే ధర కలుపుకుంటే బయట మార్కెట్ కన్నా ఎక్కువగా ఉందని రైతులు అంటున్నారు. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఖజానాకు గండికొట్టడమే. బ్రాండెడ్, గ్యారెంటీల ముసుగుతో కొటేషన్లు ఎక్కువగా ఇచ్చి కంపెనీల డీలర్లు దోచుకుంటున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ ధరలు బేరీజు వేసుకున్న రైతాంగం సబ్సిడీ యంత్ర పరికరాలపై ఆసక్తి చూపట్లేదు. మండలాల వారీగా అధికారులకు లక్ష్యాలు ఇచ్చి, వాటిని పూర్తి చేయాలని మెడ మీద కత్తిపెట్టి వ్యవసాయ శాఖ పనిచేయించింది. మార్చి ఆఖరుకే గడువు విధించారు. రైతుల నుంచి పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం గడువు పొడిగించుకుంటూ వచ్చింది. ఈనెల మొదటి వారంలో దరఖాస్తుల ప్రక్రియను వ్యవసాయశాఖ నిలిపివేసింది. సబ్సిడీ కోసం ఎగబడాల్సిన రైతులు దానిని కాదనుకునేలా వ్యవహరించడం వెనుక ఉన్న కారణాలపై దృష్టి పెట్టే పని వ్యవసాయ శాఖ చేయలేదు. సబ్సిడీపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవస్థల వైఫల్యం కూడా ప్రస్తుత పరిస్థితికి కారణంగా ఉంది. అన్నదాతల దగ్గర డబ్బు లేకపోవడం కూడా ఇందుకు కారణమనే వాదన ఉంది.

మార్కెట్‌లో కంటే ఎక్కువగా ధరలు



రోటావేటరకు దరఖాస్తు చేసుకున్నా. ధర బయట మార్కెట్‌లో కంటే ఎక్కువగా ఉంది. ధరలపై కంపెనీలతో ప్రభుత్వం చర్చించి, బయట మార్కెట్ కంటే తక్కువకు ఇస్తే బాగుంటుంది.

-ప్రకాష్, రైతు, హరేసముద్రం

ధరలు ఎక్కువగా ఉన్నాయి



వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు ఎక్కువగా ఉన్నాయి. స్ప్రేయర్ ధర బయట మార్కెట్ కంటే ఎక్కువగా ఉంది. నాణ్యత ఏ మాత్రం ఉన్నాయో తెలియడం లేదు.

- నిరంజన్, రైతు, బొమ్మనహాళ్



కేంద్రహోంశాఖ సహాయమంత్రిని కలిసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ఆర్డీటీకి సహకరించండి

కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్

ధర్మవరం, మే 28(ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్డీటీకి కేంద్రం సహకరించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కోరినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కేంద్రమంత్రిని బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై చర్చించారు. ఈక్రమంలోనే అనంతపురం జిల్లా కేంద్రంగా 55 ఏళ్ల పాటు విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్డీటీ గురించి ప్రస్తావించినట్లు మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ సంస్థకు సంబంధించి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సంప్రదించి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడించారు.

మద్యం మత్తులో భార్యను పొడిచిన భర్త

గుమ్మఘట్ట, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోనబావి గ్రామంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో దళిత సాల్మాన్ తన భార్య శాంతమ్మ(38)ను కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. అడ్డు పడిన 14 ఏళ్ల క్రాంతిని సైతం కత్తితో గాయపరిచాడు. గత కొంత కాలంగా మద్యం సేవించి కుటుంబ పోషణను పట్టించుకోకపోవడంతో కుటుంబసభ్యులు మందలించారు. దీంతో భార్య భర్తల మధ్య తగాదాలు పెరిగి సాల్మాన్ భార్య శాంతమ్మపై ఇంట్లో ఉన్న కత్తితో పొడిచి గాయపరిచాడు. వెంటనే ఇరుగుపొరుగువారు సమీప బంధువులు గాయపడిన శాంతమ్మ, కూతురు క్రాంతిని చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



చికిత్స పొందుతున్న శాంతమ్మ

అనంతలో ముగ్గురు చిన్నారుల అదృశ్యం

డోన్‌లో ప్రత్యక్షం... పిలుచుకొచ్చిన పోలీసులు


సీసీ ఫుటేజీలో చిన్నారులు

అనంతపురం క్రైం, మే 28(ఆంధ్రజ్యోతి): నగరంలో ఆడుకోవడానికి వెళ్లిన ముగ్గురు పిల్లలు అదృశ్యమయ్యారు. బస్సు ఎక్కి గంటల వ్యవధిలో జిల్లాను దా టేశారు. ఇంటికొచ్చిన తల్లిదండ్రులకు పిల్లలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. డోన్‌లో ఉన్నట్లు కనుగొన్న పోలీసులు పిల్లలను తెచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలు ఇలా... నగరంలోని షిర్డీనగర్‌లో అర్జున్, మీనాక్షి దంపతులు నివాసముంటున్నారు. అర్జున్ రోల్డ్‌గోల్డ్ వస్తువులు తీసుకొచ్చి పల్లెల్లో విక్రయిస్తుంటాడు. మీనాక్షి స్థానికంగా ప్లాస్టిక్ ఫ్లవర్‌షాపు పెట్టుకుని జీవనం సాగిస్తోంది. వీరికి 12ఏళ్ల అక్షర, ఎనిమిదేళ్ల అశ్వత్థ సంతానం. పిల్లలకు వేసవి సెలవులు కావడంతో బుధవారం ఉదయం ఇంటి ఎదుట ఆడుకుంటున్నారు. అర్జున్ ఉదయం 6గంటలకు, మీనాక్షి 8.15గంటలకు తమ పనుల నిమిత్తం వెళ్లారు. అర్జున్ 9గంటల సమయంలో ఇంటికి వచ్చి చూస్తే పిల్లలు కనిపించలేదు. దీంతో భార్య మీనాక్షికి ఫోన్ చేశాడు. దీంతో ఆందోళన చెందిన ఇద్దరూ పిల్లల కోసం వెతికారు. అదే సమయంలో వారి ఇంటి పక్కనున్న ఎనిమిదేళ్ల షాహీదా కూడా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతకడం మొదలుపెట్టారు. దీంతో ఎక్కడున్నారోనని బస్టాండ్, రైల్వేస్టేషన్లు వెతికారు. కనిపించకపోవడంతో వారు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ శాంతిలాల్, ఎస్ఐ శరత్‌చంద్ర, సిబ్బందిని అప్రమత్తం చేశారు.

డోన్ బస్టాండ్‌లో ప్రత్యక్షం

పిల్లలు అదృశ్యమయ్యారన్న విషయం తెలుసుకున్న సీఐ శాంతిలాల్ ఇంటి వద్దకు వెళ్లి ఆరా తీశారు. చుట్టుపక్కల ఆడుకునే పిల్లలతో మాట్లాడారు. మాటల క్రమంలో ఆ ముగ్గురిలో అక్షర, అశ్వత్థ తమ అమ్మ కొడుతోందని ఊరికి వెళ్తున్నామని చెప్పారట. ఏ ఊరు అని అడిగితే డోన్ మా ఊరు...అక్కడికెళ్తున్నాం అని చెప్పారట. మీనాక్షి సొంతూరు డోన్. పిల్లల కోసం తల్లిదండ్రులు అప్పుడప్పుడు ఇచ్చే డబ్బు తీసుకుని ఇంటి నుంచి బయటకు వచ్చారు. నేరుగా ఆ ముగ్గురూ బస్టాండ్‌కు వెళ్లారు. షాహీదాకు ఏమీ తెలియకుండానే వారిని అనుసరించింది. ముగ్గురూ డోన్‌కు వెళ్లారు. అక్కడ దిగి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నారు. సీఐ శాంతిలాల్, సిబ్బంది సీసీ ఫుటేజీలు పరిశీలించగా పిల్లలు బస్టాండ్‌కు వెళ్లడం కనిపించింది. సీఐ ఆదేశాలతో పోలీసులు నేరుగా డోన్‌కు వెళ్లి పిల్లలను పిలుచుకొచ్చారు. వారిని తల్లిదండ్రులకు అప్పగించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

యువతి అదృశ్యం.. ఆచూకీ లభ్యం

అనంతపురం విద్యుత్‌నగర్‌లో నివాసముంటున్న నాగభూషణం కుమార్తె సాకే సాహిత్య మంగళవారం రాత్రి ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువుల ఇంట్లో ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాహిత్య మానసిక స్థితి సరిగా లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆచూకీ లభించిందని బుధవారం అర్ధరాత్రి సీఐ శ్రీకాంత్ తెలిపారు.

పెనుకొండలో అక్కాచెల్లెలు..


అదృశ్యమైన తహసీన్, ఫిర్దోస్

పెనుకొండ టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని క మాన్ వీధిలో నివాసముంటు న్న షేక్ రియాజ్ కుమార్తెలు తహసీన్, ఫిర్దోస్ కనిపించకుం డా పోయారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. షేక్ రియాజ్ ఐస్ క్రీం వ్యాపారం, అతడి భార్య నూర్జహాన్ కుట్టుమిషన్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి తహసీన్, ఫిర్దోస్, మరో కుమార్తె ఉన్నారు. మంగళవారం హిందూపురంలో ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వచ్చారు. ఈ క్రమంలో అదేరోజు సాయంత్రం నుంచి తహసీన్, ఫిర్దోస్ కనిపించకుండా పోయారు. దీనిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బెళుగుప్పలో ఇద్దరు..


అదృశ్యమైన మహేష్, చామంతి

బెళుగుప్ప, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇద్దరి అదృశ్యంపై కేసులు నమోదు అయినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. శీర్పి గ్రామానికి చెందిన ఎం మహేష్ (34), ఈనెల 20న బ్యాంకులో పంట రుణాల రెన్యువల్ చేయడానికి కళ్యాణదుర్గం వెళుతున్నట్లు చెప్పి వెళ్లాడు. ఇంతవరకు ఇంటికి రాలేదు. బంధువుల ఊర్లల్లో కూడా లేరని భార్య రూప పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. హనిమిరెడ్డిపల్లికి చెందిన చామంతి జ్యోతి (30) ఈనెల 27న ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఆమె మామ కృష్ణప్ప ఫిర్యాదు చేయగా ఎస్ఐ శివ కేసు నమోదు చేశారు.

రైతు ఆత్మహత్య

ధర్మవరం రూరల్, మే 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన రైతు జ్వాలా లక్ష్మిరెడ్డి(60) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన మేరకు... జ్వాలా లక్ష్మిరెడ్డి ఈనెల 26న ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదన్నారు. కుటుంబ సభ్యులు పొలం వద్ద, బంధువుల ఇళ్ల వద్ద ఆరాతీసినా కనిపించలేదు. వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న వంకలో కంప చెట్టుకు ఉరి వేసు కుని మృతి చెందిన లక్ష్మిరెడ్డిని గొర్రెల కాపరులు బుధవారం గుర్తించారు. వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లడంతో మూడురోజుల కిందటే ఉరి వేసుకున్నట్లు పోలీసులు భావించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఆత్మహత్య కారణాలు తెలియరాలేదు.

అనారోగ్యంతో మనస్తాపం చెంది ఆర్టీసీ డ్రైవర్..

నల్లచెరువు(కదిరి), మే 28(ఆంధ్రజ్యోతి): నల్లచెరువులోని వీవర్స్‌కాలనీకి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సుధాకర్ (43) అనారోగ్యంతో మనస్తాపం చెంది బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుధాకర్ ఆర్టీసీ హిందూపురం డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తుండేవారు. రెండు నెలలుగా వెన్ను, కడుపు నొప్పితో బాధపడుతుండేవాడు. దీంతో మెడికల్ లీవ్ పెట్టాడు. సుధాకర్ భార్య అనితమ్మ.. ఇద్దరు కుమార్తెలతో పుట్టింటికెళ్లింది. ఇంట్లో ఎవరూలేని సమయంలో సుధాకర్ పైకప్పునకు ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, శవాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సుధాకర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేశారు.

ఆంధ్రజ్యోతి
ద్వారా మిమ్మల్ని అభిమానించే వారికి శ్రేయోభిలాషులకు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేయండి.
Advertisements
జన్మదిన వేడుకలు
వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు
స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మొదలగు అన్ని రకముల పత్రిక ప్రకటనలకు మీ పిలుపుతో మా ప్రతినిధిని సంప్రదించండి.
యాడ్స్ డిపార్ట్‌మెంట్: 99854 11165, 99854 11179, 9900167475,
ప్రతి ప్రకటనపై GST 5% వర్తించబడును.
అనంతపురం: 99854 10956, 99854 01208, 99854 01251, 99854 03749, 77804 27767
గుంతకల్లు: 89195 18075,
హిందూపురం: 97036 18698,
లేదా మీ సమీప ఆంధ్రజ్యోతి ఏజెంటును సంప్రదించండి.

ధియేటర్ల తనిఖీ

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పరిశీలన
- కనిపించని పరిశుభ్రత.. సౌకర్యాలు
- అనంతలో అనుమతిలేని గౌరీ థియేటర్
- ఆగ్రహం వ్యక్తంచేసిన రెవెన్యూ అధికారులు


తాడిపత్రిలో సాయితేజ థియేటర్‌ను పరిశీలిస్తున్న అధికారులు


బొమ్మనహాళ్‌లో థియేటర్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

(న్యూస్ నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి జిల్లాలోని సినిమా థియేటర్లను రెవెన్యూ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు థియేటర్లలో సౌకర్యాలు, భద్రత, టిక్కెట్ల ధరలు, ఆహార పదార్థాల నాణ్యత, ధరలు, అనుమతులు.. ఇలా అన్ని అంశాలను పరిశీలించారు. చాలా థియేటర్లలో సౌకర్యాలు లేవని గుర్తించారు. పద్ధతిగా నిర్వహించాలని హెచ్చరించారు. తినుబండారాల ధరల వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

● అనంతపురంలో తహసీల్దారు హరికుమార్‌తో కలిసి ఆర్డీఓ కేశవనాయుడు గౌరీ కాంప్లెక్స్‌ను తనిఖీ చేశారు. గత ఏడాదే అనుమతి పూర్తి అయినట్లు గుర్తించారు. రెన్యువల్ చేసుకోవాలని నోటీసులు జారీ చేసినా స్పందించలేదని ఆర్డీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైర్ సర్టిఫికెట్ కూడా లేదని అన్నారు. పార్కింగ్, పరిశుభ్రత, ధరలలో లోపాలు ఉన్నాయని, కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని తెలిపారు.

● సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు రామక్రిష్ణ సిబ్బందితో కలిసి త్రివేణి కాంప్లెక్స్‌లో తనిఖీలు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ మంజునాథ్ సిబ్బందితో కలిసి ఎస్వీ థియోటర్‌లో తనిఖీలు చేశారు. ఆర్ఐ సందీప్ సిబ్బందితో కలిసి శాంతి థియోటర్ కాంప్లెక్స్‌ను తనిఖీ చేశారు. వీరందరూ నివేదికలను తహసీల్దారు హరికుమార్‌కు సమర్పించారు.


గుంతకల్లు థియేటర్‌లో టిక్కెట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమాదేవి

● కళ్యాణదుర్గంలో మూడు సినిమా థియేటర్లను వీఆర్వో కార్తీక్‌తో కలిసి తహసీల్దార్ భాస్కర్ తనిఖీ చేశారు. ప్రేక్షకులు రాకపోవడంతో 15 రోజుల నుంచి మూసివేశామని నిర్వాహకులు వారికి తెలియజేశారు.

● ధర్మవరంలోని రంగా సీసీ కాంప్లెక్స్‌ను ఆర్డీఓ మహేష్ తనిఖీ చేశారు. తినుబండరాలను, వాటి ధరలను పరిశీలించారు. ధరల పట్టిక లేకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ● గుంతకల్లులో థియేటర్లను తహసీల్దారు రమాదేవి తనిఖీ చేశారు. అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఐ హరిప్రసాద్, వీఆర్వోలు కృష్ణ, శ్రీకాంత్, చిట్టిబాబు, సాయి తనిఖీల్లో పాల్గొన్నారు.

● రాయదుర్గంలో మధు, ప్యాలెస్ టాకీస్‌లను తహసీల్దార్ నాగరాజు తనిఖీ చేశారు. మధు టాకీస్ నెలరోజుల నుంచి మూతపడి ఉందని, ప్యాలెస్ టాకీస్‌లో కొన్ని ఉల్లంఘనలు గుర్తించామని తెలిపారు. ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు.

● కణేకల్లు చిక్కణ్ణేశ్వర థియేటర్‌ను ఇన్‌చార్జి తహసీల్దారు నాగరాజు బుధవారం తనిఖీ చేశారు. కలెక్షన్లు లేకపోవడంతో 20 రోజుల నుంచి మూసివేసినట్లు గుర్తించారు.

● బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్‌లో సినిమా థియేటర్‌ను తహసీల్దార్ మునివేలు, డీటీ శ్యామ్ తనిఖీ చేశారు. లోపాలను గుర్తించి, పలు సూచనలు చేశారు.

● పామిడిలోని హనుమాన్, మంజు థియేటర్లను తహసీల్దార్ శ్రీధర మూర్తి తనిఖీ చేశారు. సీటింగ్ కెపాసిటీ, తినుబండారాలు, లైసెన్స్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను పరిశీలించారు. రీసర్వే డీటీ విజయ్, వీఆర్వో నాగప్ప పాల్గొన్నారు.

● ఉరవకొండలో మూడు సినిమా థియేటర్లను రీసర్వే డీటీ పవన్, ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వోలు తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

కిడ్నాపా..? అరెస్టా..?

దుమారం రేపుతున్న 'రత్నాకరం' భూవివాదాలు

ఎనిమిది రోజులుగా కనిపించని సత్యనారాయణరాజు

ప్రైవేటు వ్యక్తులు.. పోలీసుల అదుపులో సెటిల్‌మెంట్లు..?

పుట్టపర్తి, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రానికి చెందిన గోకులం రత్నాకరం సత్యనారాయణరాజు అనే రియల్టర్ 'కిడ్నాప్' వ్యవహారం కలకలం రేపుతోంది. భూ వివాదాలు, బినామీ వ్యవహారాల నేపథ్యంలో ఎనిమిది రోజులుగా కొందరు ప్రైవేటు వ్యక్తులు, పోలీసులు సత్యనారాయణ రాజును అదుపులో ఉంచుకుని సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తున్నారు. 'పోలీస్ స్టేషన్‌కు వెళితే పట్టించుకోవడం లేదు. ఫిర్యాదును స్వీకరించడం లేదు. మా అన్న ఏమయ్యాడో తెలియడం లేదు' అని సత్యనారాయణ సోదరుడు ఆంధ్రజ్యోతిని బుధవారం రాత్రి ఆశ్రయించారు. సత్యనారాయణరాజు పేరుమీద పుట్టపర్తిలో కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని సమాచారం. ఆ భూములపై కన్నేసిన పుట్టపర్తికి చెందిన కొందరు ఈ నెల 20న కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సత్యనారాయణరాజు బుధవారం తన తల్లికి ఫోన్ చేసి, తన పేరిట ఉన్న విలువైన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని విలపించినట్లు తెలిసింది. పది రోజులుగా తన కుమారుడు కనిపించడం లేదని, కాపాడాలని కుటుంబ బుధవారం సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పోలీసులే ఈ నెల 20న దగ్గరుండి తీసుకెళ్లారని వారు ఆరోపిస్తున్నారు. సత్యనారాయణ రాజును చూపించాలని పోలీసులను అడిగితే పొంతనలేని సమాధానలు చెబుతున్నారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చిత్రహింసలు..?

ఏదైనా కేసులో నిందితుడిగా సత్యనారాయణ రాజును పోలీసులు అదుపులోకి తీసుకుంటే 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరచాలి. దర్యాప్తు కోసం కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకోవచ్చు. ఇవేవీ కాదనుకుంటే కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించి ఏమయ్యాడో కనిపెట్టాలి. కానీ ఎనిమిది రోజులు అవుతున్నా ఈ వ్యవహారంలో నోరు మెదపడం లేదు. కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాల ప్రకారం సత్యనారాయణరాజు అదృశ్యం వెనుక కొందరు పోలీసులతోపాటు ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం కనిపిస్తోంది. అతన్ని చిత్రహింసలు పెట్టి ఆస్తులు రాయించుకున్నారనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

బినామీ వ్యవహారాలు కూడా..

పుట్టపర్తికి వచ్చే బాబా భక్తుల్లో కొందరు విదేశీయులకు సత్యనారాయణరాజు బీనామీగా ఉన్నాడని ప్రచారం జరుగుతోంది. వారి తరపున పుట్టపర్తిలో భూములు కొనుగోలు చేశాడని, అవి రూ.కోట్లు పలుకుతుండటంతో తిరిగి అప్పగించకుండా సత్యనారాయణరాజు ఎదురు తిరిగాడని అంటున్నారు. బినామీ వ్యవహారాలు చట్ట వ్యతిరేకం కావడంతో సెటిల్‌మెంట్‌ల దిశగా వ్యవహారాలు నడిపిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కిడ్నాప్, బెదిరింపులు, చిత్రహింసలు, బలవంతపు రిజిస్ట్రేషన్‌లు వంటి ఆరోపణలు వస్తున్నాయి. ఈ తతంగంలో పోలీసు శాఖకు మరకలు అంటుతున్నాయి.

మా వద్దే ఉన్నాడు..


విజయ్‌కుమార్, డీఎస్పీ

పోలీసులు ఈ నెల 20న సత్యనారాయణరాజును విచారణ పేరుతో తీసుకువెళ్లినట్లు సమాచారం. ఇన్ని రోజులుగా అరెస్టు చూపకపోవడం విమర్శలకు, అనుమానాలకు తావిస్తోంది. సత్యనారాయరాజును అరెస్టు చేశారా..? కిడ్నాప్ అయ్యారా..? అని పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్‌ను వివరణ కోరగా, తమ అదుపులో ఉన్నాడని బుధవారం రాత్రి తెలిపారు. అమెరికాకు చెందిన అరవిన్ ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. సత్యనారాయణ రాజును బినామీగా పెట్టుకుని అరవిన్ పుట్టపర్తిలో భూములు కొనుగోలు చేశారని తెలిపారు. విదేశాల నుంచి రూ.8.5 కోట్ల లావాదేవీలు సత్యనారాయణరాజు ఖాతా నుంచి జరిగాయని తెలిపారు. అందుకే సత్యనారాయణరాజును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామన్నారు. అమెరికా, జర్మనీకి చెందిన మరో ఇద్దరు కూడా సత్యనారాయణ రాజుపై ఫిర్యాదు చేశారని, ఆ దిశగా విచారణ చేపట్టామని తెలిపారు. సత్యనారాయణ రాజును ఎవరూ కిడ్నాప్ చేయలేదని అన్నారు.

మంత్రి లోకేశ్ దృష్టికి చామలూరు స్కూల్ సమస్య

విచారణ నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

అనంతపురం విద్య, మే 28(ఆంధ్రజ్యోతి): నార్పల మండలం యూపీ స్కూల్ సమస్యను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నార్పల ఎంఈఓను రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. చామలూరు అప్పర్‌ప్రైమరీ స్కూల్‌ను ఇటీవల అధికారులు రద్దు చేసి మోడల్ ప్రైమరీ స్కూల్‌గా మార్చారు. దీన్ని కేసేపల్లిలో విలీనం చేశారు. అయితే ఈ ఘటనపై గతంలో గ్రామస్థులు, తల్లిదండ్రులు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకు, కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. 'గ్రామంలో సుమారు 2 వేల జనాభా ఉంది. యూపీ స్కూల్‌లో 6, 7, 8 తరగతుల్లో 40 మంది విద్యార్థులు ఉన్నారు. యూపీ స్కూల్‌ను మోడల్ ప్రైమరీగా మార్చి కేసేపల్లిలో విలీనం చేయడం వల్ల కేసేపల్లికి వెళ్లాంటే సుమారు 5 కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేయాల్సి ఉంది. దారి మధ్యలో వాగులు, వంకలు దాటి వెళ్లాల్సి ఉంది. దీని వల్ల పిల్లలు స్కూల్ వదిలేసి డ్రాపౌట్లుగా మారే ప్రమాదం ఉంది. సమస్య పరిష్కరించండి' అంటూ ఫిర్యాదులు వెళ్లాయి. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఇటీవల గ్రామస్థుడు, విద్యార్థి తండ్రి రవికుమార్ చామలూరు స్కూల్ సమస్యను విద్యాశాఖ మంత్రికి గ్రీవెన్స్ పంపాడు. గ్రీవెన్స్ నెంబర్ ఏటీపీ 202505262558 నమోదైంది. దీంతో విచారణ చేయాలంటూ మంత్రి నుంచి కమిషనర్‌కు, తర్వాత డీఈఓకు వచ్చింది. దీంతో ఈ ఘటనపై రిపోర్ట్ ఇవ్వాలంటూ ఎంఈఓకు ఆదేశాలు వచ్చాయి.

హలో.. కలెక్టర్‌ను మాట్లాడుతున్నా..!

మీ సమస్య పరిష్కారమైందా..?.. ఫిర్యాదిదారుతో ఆరా

నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఆగ్రహం

వీఆర్వో, తహసీల్దార్‌కు నోటీసుల జారీకి ఆదేశాలు

అనంతపురం టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): 'హలో.. నేను మీ కలెక్టర్ వినోద్‌కుమార్‌ను మాట్లాడుతున్నా. మీరు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీ పరిష్కారమైందా?' అంటూ కలెక్టర్ స్వయంగా బాధితుడికి ఫోన్‌చేసి, ఆరాతీశారు. పరిష్కారం కాలేదని బాధితుడు చెప్పడంతో కలెక్టర్.. సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం చేసిన వీఆర్వో, తహసీల్దార్‌కు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. పామిడి మండలం అనుంపల్లికి చెందిన వ్యక్తి ఈ ఏడాది మార్చి 7వ తేదీన తన భూమి మరొకరు ఆక్రమించుకున్నారనీ, న్యాయం చేయాలని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చారు. దీనిపై బుధవారం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నేరుగా కలెక్టర్.. ఫిర్యాదుదారుడికి కలెక్టర్ ఫోన్ చేశారు. ఫిర్యాదు పరిష్కారం అయిందా అని ఆరాతీశారు. పరిష్కారం కాలేదనీ, ఎవరూ పట్టించుకోవట్లేదని అర్జీదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సంబంధిత వీఆర్వోకి ఫోన్ చేసి, ఫిర్యాదు పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. సరైన సమాధానం ఇవ్వలేదు. తర్వాత పామిడి తహసీల్దార్‌కు ఫోన్ చేయగా.. ఆయన కూడా నీళ్ల నమిలారు. దీంతో ఆయనపై కలెక్టర్ మండిపడ్డారు. వీఆర్వో జ్యోతికి షోకాజ్, తహసీల్దార్‌కు కాషన్ నోటీసు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ భూమిని బాధితుడికి వెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

1న క్రికెట్ జట్ల సెలెక్షన్స్

అనంతపురం క్లాక్‌టవర్, మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీ స్టేడియంలో మహిళల అండర్-23, అండర్-19, బాలికల అండర్-15 క్రికెట్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. 2002 సెప్టెంబరు 1వ తేదీ తరువాత జన్మించిన వారు అండర్-23కి, 2006 సెప్టెంబరు 1వతేదీ తరువాత పుట్టినవారు అండర్-19కి, 2013 ఆగస్టు 31వతేదీ నుంచి 2009 సెప్టెంబరు 1వ తేదీ మధ్య జన్మించిన వారు అండర్-15 విభాగానికి అర్హులన్నారు. ఆసక్తి, అర్హతగల వారు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, క్రీడాసామగ్రి, యూనిఫాంతో హాజరుకావాలని కోరారు.

ఖాళీలు చూపాలంటూ ఆందోళన

డీఈఓ డౌన్.. డౌన్.. అంటూ బాధిత టీచర్ల నినాదాలు


ధర్నా చేస్తున్న బాధిత టీచర్లు, నాయకులు

అనంతపురం విద్య, మే 28(ఆంధ్రజ్యోతి): స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిష్ ప్రమోషన్ల కోసం ఖాళీలు 233 చూపాలని బాధిత టీచర్లు, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శారదా స్కూల్‌లోని బదిలీల కేంద్రం వద్ద 2023లో ఆగిన ప్రమోషన్ల ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ బాధిత టీచర్లు, పలు సంఘాల నాయకులు ధర్నా చేశారు. ఒక వైపు వెబెక్స్ జరుగుతుండగా... మరోవైపు ఆందోళనకారులు ధర్నా చేశారు. 'డీఈఓ డౌన్ డౌన్.' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అరగంటపాటు నేలపై కూర్చుని, నిరసన తెలిపారు. తర్వాత బాధిత టీచర్లు, సంఘాల నాయకులు మాట్లాడుతూ... గతంలో ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లకు 230 పోస్టులు చూపిన వారు... ఇప్పుడు 19 మాత్రమే చూపుతుండటం దారుణం అన్నారు. 2025 డీఎస్సీలో రిక్రూట్‌మెంట్‌కు 103 పోస్టులు చూపిన అధికారులు ప్రమోషన్లకు 233 పోస్టులు చూపాల్సి ఉందన్నారు. 70 శాతం ప్రమోషన్ల పోస్టులు ఎక్కడికెళ్లాయని ప్రశ్నించారు. ఈ మేరకు డీఈఓ ప్రసాద్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సమస్యలను రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు సూర్యుడు, జయరాంనాయక్, చంద్రశేఖర్, శ్రీనివాస్ నాయక్, సిరాజుద్దీన్, గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, సుధాకర్, శంకరమూర్తి, నాగిరెడ్డి, కేశవరెడ్డి, ఓబులేసు, లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి, విజయశ్రీ, నరసింహులు, ఓబిరెడ్డి, సూర్యనారాయణ, రసూల్ పాల్గొన్నారు.

బీఫార్మసీ ఫలితాలు విడుదల

అనంతపురం సెంట్రల్, మే 28(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఫార్మసీ పరీక్షల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. నాలుగో సంవత్సరం ప్రథమ సెమిస్టర్ (ఆర్ 15, 19) పరీక్షలను ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ నాగప్రసాద్ నాయుడు తెలిపారు. ఎమ్మెస్సీ తృతీయ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ పరీక్షలు కూడా నిర్వహించామన్నారు. వాటి ఫలితాల కోసం విద్యార్థులు https://jntuaresults.ac.in/ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో సీఈ ప్రొఫెసర్ శివకుమార్, ఏసీఈలు శేఖర్‌రాజు, అంకారావు, శ్రీధర్ పాల్గొన్నారు.

బదిలీలకు 231 మంది దరఖాస్తు

జడ్పీ యాజమాన్యంలో కంపల్సరీ కింద 131, రిక్వెస్టు కింద 100 మంది..

అనంతపురం విద్య, మే 28(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ యాజమాన్యం కింద సాధారణ బదిలీలకు 231 మంది దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం జడ్పీ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఒకేచోట ఐదేళ్లు పూర్తయి తప్పనిసరిగా బదిలీ కావాల్సినవారు 131 మంది దరఖాస్తు చేయగా.. ఐదుగురు వేయలేదు. రిక్వెస్టు కింద 100 మంది అప్లై చేశారు. కంపల్సరీ బదిలీల్లో సీనియర్ అసిస్టెంట్లు ఏడుగురు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు ఇద్దరు చొప్పున, రికార్డు అసిస్టెంట్లు 45 మంది, ల్యాబ్ అసిస్టెంట్లు 15 మంది, లైబ్రేరియన్ ఒకరు, ఆఫీస్ సబార్డినేటర్స్ 64 మంది ఉన్నారు. ఐదుగురు ఆఫీస్ సబార్డినేట్లకు తప్పనిసరి అయినా బదిలీలకు దరఖాస్తు చేయలేదు. రిక్వెస్టు బదిలీ కోసం ఏఓలు 13 మంది, సీనియర్ అసిస్టెంట్లు 16 మంది, జూనియర్ అసిస్టెంట్లు 29 మంది, టైపిస్టులు 9 మంది, రికార్డు అసిస్టెంట్లు 15 మంది, ల్యాబ్ అసిస్టెంట్లు ముగ్గురు, ఆఫీస్ సబార్డినేట్స్ 15 మంది అప్లై చేశారు.

బదిలీకి 9,783 మంది టీచర్ల దరఖాస్తు!

తప్పనిసరి 6,060, రిక్వెస్టు కింద 3,723.. ముగిసిన గడువు

అనంతపురం విద్య, మే 28(ఆంధ్రజ్యోతి): బదిలీలకు 9,783 మంది టీచర్లు దరఖాస్తు చేశారు. మంగళవారంతో ఆన్‌లైన్‌లో బదిలీల దరఖస్తు గడువు ముగిసింది. ఐదేళ్లు పూర్తి చేసుకున్న ప్రధానోపాధాయయులు, ఎనిమిదేళ్లు పూర్తయి టీచర్లు తప్పనిసరి బదిలీ కింద 6,060 మంది, రిక్వెస్టు కింద 3,723 మంది దరఖాస్తు చేశారు. వీరిలో ప్రైమరీ స్కూల్ టీచర్లు 208, గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు 191, సెకండరీ గ్రేడ్ టీచర్లు 4642, స్కూల్ అసిస్టెంట్ (నాన్ లాంగ్వేజెస్) 2935, స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్) 1,652, పీఈటీలు 38, లాంగ్వేజ్ పండిట్లు 117 మంది దరఖాస్తు చేసుకున్నారు.

చీనీ టన్ను రూ.33 వేలు

అనంతపురం రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లోని చీనీ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.33,770 పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ.3 వేలు, సరాసరి రూ.20వేలతో అమ్ముడుపోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 597 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

మరింత మద్దతు..!

రైతులకు కేంద్రం తీపికబురు

పలు ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపు

అనంతపురంరూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రభుత్వం.. రైతులకు తీపికబురు పంచింది. ఖరీఫ్ సీజన్‌లో పలు రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంచింది. ఆ మేరకు బుధవారం పెంచిన ధరలను వెల్లడించింది. వరి క్వింటాపై రూ.69, జొన్న రూ.328, సజ్జ రూ.150, రాగులు రూ.596, వేరుశనగ రూ.480, మొక్కజొన్న రూ.175, కందిపప్పు రూ.450, పెసలు రూ.86, మినుములు రూ.400, పొద్దుతిరుగుడు రూ.441, సోయాబీన్ రూ.436, ఒలిసెలు రూ.820, పత్తి రూ.589 చొప్పున పెంచింది.

పెరిగిన మద్దతు ధర వివరాలు ఇలా..

పంట	పాత ధర క్వింటాకి.. (రూపాయల్లో..)	పెరిగిన ధర కలిపి (రూపాయల్లో..)
వరి	2,300	2,369
జొన్నలు	3,371	3,699
సజ్జలు	2,625	2,775
రాగి	4,290	4,866
వేరుశనగ	6,783	7,263
మొక్కజొన్న	2,225	2,400
కందిపప్పు	7,550	8,000
పెసులు	8,682	8,768
మినుములు	7,400	7,800
పొద్దుతిరుగుడు	7,280	7,721
సోయాబీన్	4,892	5,328
ఒలిసెలు	8,717	9,537
పత్తి	7,121	7,710

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ పేమెంట్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 237558

ఉచిత విద్యావకాశాలు
ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి B.Sc (Nursing). B.Sc (MLT),BPT (ఫిజియోథెరపీ) GNM (Nursing) DMLT (బ్లడ్‌టెస్ట్ కోర్సు) Goverment సీట్స్‌కి అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు ఫ్రీ హాస్టల్ కలదు. సంప్ర: జి.మురళి,అనంతపురం సెల్ 9030661651.
AJA- 237555

కావలెను
నర్సింగ్ స్కూల్ నందు పనిచేయుటకు హాస్టల్ వార్డెన్ మరియు వంట మనిషి కావలెను. లేడీస్ మాత్రమే సంప్రదించండి: Cell:9989953273.
AJA-96

GOVT ఆఫీస్ ఆటోమేషన్ కోర్స్
ఫీజు:20% రాయితీతో రూ.7,200, సీట్స్:60 Q:10th ఆపైన, లాస్ట్ డేట్ జూన్ 15, అడ్రస్: సాయి ఇన్‌స్టిట్యూట్, కమలానగర్, Anantapur,Cell:9059723829.
AJA-Sathish

WANTED
★ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ని, పిల్లలను చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు కావలెను. ఏజెంట్స్ కూడా కావలెను. జీతం: 15k, ఏజెంట్ కమిషన్ : 5k. ఫోన్: 8977517749 AJH-6753

కావలెను
APSRTC ఇంద్ర ఏసి BUS అటెండర్, శ్రామికులు, స్వీపర్స్ హిందూపురం డిపో నందు బస్సులకు డీజిల్ పట్టుటకు వర్కర్లు కావలెను. Cell:7989636359.
AJA-Krishna

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

న్యూస్ బాక్స్

ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం


అలంకరణలో స్వామి మూలవిరాట్

నార్పల, మే 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఆలయ పదో వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు బ్రహ్మేంద్రస్వామి ఉదయమే మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, అలంకరణ, అర్చనలు చేశారు. ఆలయంలో సాయి బాబా భక్తులు గీతాపారాయణంతోపాటు బాబా పాటలను అలపించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.

వేరుశనగ విత్తన కాయల ప్రాసెసింగ్ పరిశీలన

అనంతపురం రూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లిలో ఉన్న జస్వంత్ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏడీ శశికళ బుధవారం పరిశీలించారు. అందులో వేరుశనగ ప్రాసెసింగ్, బస్తా తూకం పరిశీలించారు. అనంతరం ఆకుతోటపల్లి గ్రామం లోని రైతు సేవా కేంద్రాలకు వచ్చిన వేరుశనగ కాయలను పరిశీ లించారు. రైతులతో మాట్లాడారు. ఆర్ఎస్‌కేకు వచ్చిన విత్తనకా యలను రైతులు పరిశీలించిన తరువాత నాణ్యంగా ఉండటంతో దింపామన్నారు. కాగా మండలానికి 1600 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు కేటాయించారని, ఇందులో 500 క్వింటాళ్ల వరకు వచ్చాయన్నారు. వచ్చిన వాటిని ఆర్ఎస్‌కేలోనే దింపుతామన్నారు.

నేటి నుంచి యోగా పోటీలు

అనంతపురం క్రైం, మే 28(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలో యోగా ఛాంపియన్ కాంపిటీషన్స్ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ బాలస్వామి తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఆరు రకాల యోగాలపై పోటీలు నిర్వహిస్తారన్నారు. సచివాలయ స్థాయిలో నిర్వహించే ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జూన్ 2వ తేదీ నుంచి 7వతేదీ వరకు నగర పరిధిలో పోటీలోఉంటాయని తెలిపారు. ఔత్సాహికులు సచివాలయ సిబ్బందిని సంప్రదించి పాల్గొనాలని తెలిపారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు సన్మానం

అనంతపురం అర్బన్, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో జరిగిన రెండో రోజు మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సీఎం చంద్రబాబును టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్ సన్మానించారు. బుధవారం మహానాడు వేదికపై సీఎం చంద్రబాబుకు కండువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

'ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి'

అనంతపురం క్లాక్‌టవర్, మే28(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, ప్రఖ్యాత నటులు ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటిం చాలని ఆలిండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అటు ప్రజాక్షేత్రంలో, దేశంలో, ఏపీలో విప్లవాత్మక పరిపాలనా సంస్కర ణలు తీసుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో పరిపూర్ణం చేశారన్నారు. భారతరత్న ఇవ్వడానికి ఎన్టీఆర్ పూర్తి అర్హులని పేర్కొన్నారు. త్వరలో ఢిల్లీలోని కేంద్రప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవిస్తామని తెలిపారు.

నీటి సరఫరాకు మూడ్రోజులు అంతరాయం

అనంతపురం క్రైం, మే 28(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలో మూడ్రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు నగర కమిషనర్ బాలస్వామి తెలిపారు. నగరానికి సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ హంసపల్లి, జల్లిపల్లి టోల్ గేట్ల వద్ద లీకేజీ ఏర్పడిందని, సంబంధిత పైపులైన్ మరమ్మతులు చేయాల్సి ఉందని కమిషనర్ తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం నుంచి జూన్ 3వ తేదీ ఉదయం నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

ఉద్యోగి సరెండర్‌కు రంగం సిద్ధం?

అనంతపురం క్రైం, మే 28(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థలో కీలకమైన టౌన్‌ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగిని ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. పలు ఆరోపణల నేపథ్యంలో ఆ ఉద్యోగిని నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు సరెండర్ చేయనున్నట్లు సమాచారం.

వైసీపీ నీచ రాజకీయానికి బలికావొద్దు

● దళిత సంఘాల నాయకులు

అనంతపురం సెంట్రల్, మే27(ఆంధ్రజ్యోతి): రాజకీయ పార్టీలు ప్రతిపక్ష, విపక్ష పాత్రలు పోషిస్తే.. వైసీపీ మాత్రం కులాల మధ్య చిచ్చుపెడుతోందని. ఆ పార్టీ రాజకీయానికి ఎవరూ బలికావొద్దంటూ దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఎం చిత్రపటం ఏర్పాటు అంశంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అధికారులను నిలదీశారన్నారు. దానికి కులాల రంగును పూసిన వైసీపీ నాయకులు బోయలు, మాదిగలు, ముస్లిం అంటూ వ్యక్తులను వాడుకుటున్నారని అన్నారు. నాయకులు కేపీ నారాయణస్వామి, చిన్నపెద్దన్న, సాకేశంకర్, రమణ, చంద్ర, ఆంజనేయులు, మల్లి, చెన్నకేశవులు, నాగేష్, నాగరాజు, కదిరప్ప, సంజీవులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను పెంచే చర్యలు దుర్మార్గం

● సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప

అనంతపురం కల్చరల్, మే28(ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను 20 శాతం పెంచేందుకు అధికారులు చేపడుతున్న సర్వేలు దుర్మార్గమని, వాటిని అడ్డుకోవాలని ప్రజలకు సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప పిలుపునిచ్చారు. ఆస్తిపన్ను పెంపుదలతో ప్రజలపై పడే భారాన్ని ప్రాంతాలవారీగా చూపుతూ ముద్రించిన కరపత్రా లను బుధవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వం ఏటా ఆస్తిపన్ను 15శాతం ఆటోమేటిక్‌గా పెరిగేలా ప్రవేశపెట్టిన విధానాన్ని రద్దుచేస్తామన్న ప్రస్తుత ప్రభుత్వం నేడు ఆస్తిపన్ను పెంచేందుకు చర్యలు చేపడుతుం డడం దుర్మార్గమన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


వెంకటప్రసాద్ మృతదేహం

నార్పల, మే28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కర్ణపోడికి గ్రామంలో బుధవారం వెంకట ప్రసాద్(52) అనే రైతు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన రైతు వెంకటప్రసాద్ రోజులాగానే అరటి చెట్లకు నీరు పెట్టేందుకు తన వ్యవసాయ తోటకు వెళ్లాడు. ఇదే క్రమంలో తోటలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు ఎగిరిపోయింది. దీంతో రైతు ట్రాన్స్‌ఫార్మర్ పైకెక్కి ఫీజు తగలించడానికి ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతమై రక్తగాయాలతో కిందపడ్డాడు. గమనించిన చుట్టుపక్కల పొలాల్లోని రైతులు వెంకటప్రసాద్‌ను నార్పలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అతడు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య రమణమ్మ, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగరాజు తెలిపారు.


ఆర్ట్స్ కాలేజీ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


జడ్పీ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు, అభిమానులు

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

(ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్)

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతిని బుధవారం అనంతపురం నగరంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సూచనల మేరకు నగరంలోని టీడీపీ అర్బన్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత స్థానిక ఆర్ట్స్ కళాశాల, జడ్పీ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే అనంతపురం గాయనీగాయకులు, నందమూరి అభిమానుల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జడ్పీ హాల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదిమూర్తి నగర్‌లోని ఉపాధ్యాయ భవన్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కళాకారులు ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని పాటలను ఆలపిస్తూ ఆయనకు స్వర నీరాజనం పలికారు. అలాగే మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆశ్రమానికి చెందిన దివ్యాంగులతో భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సహాయార్థం ఎస్కేయూ విశ్రాంత ప్రొఫెసర్ ఆచార్య సుధాకర్‌బాబు రూ.5,116, విశ్రాంత తహసీల్దార్ పాలసముద్రం నాగరాజు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మీనాక్షమ్మ ఫౌండేషన్ ట్రస్టు నిర్వాహకుడు రవికాంత్ రమణకు అందజేశా రు. అనంతపురం బస్టాండు ఆవరణలో ఏపీఎస్ ఆర్టీసీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో, నగరంలోని మహతి లలిత సంగీత పాఠశాలలో సంగీత కళాకారుల సమక్షంలో ఎన్టీఆర్ జయంతిని జరుపుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయంలోని సమావేశ భవనంలో శింగనమల డివిజన్ డీఈ శ్రీరాములు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఈ సురేష్, ఈఈ మురళీధర్‌రావు ముఖ్య అతిథిలుగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జేఎన్టీయూ, ఎస్కేయూలో కేక్ కట్‌చేసి, ఘన నివాళులర్పించారు. జేఎన్టీయూలో వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్డీటూ వీసీ దేవన్న ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జేఎన్టీయూ రోడ్డులోని విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఎన్టీఆర్ జయంతిలో ఆ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఈఈలు ప్రసాద్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుక్కరాయసముద్రం శింగనమల, గార్లదిన్నె, రాప్తాడు, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి తదితర మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లోను, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు.


జడ్పీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ రూరల్ నాయకులు


ఎన్టీఆర్ జయంతి, ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న నాయకులు

చేనేతలకు ఉచిత విద్యుత్‌పై సీఎంకు కృతజ్ఞతలు

● పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు

అనంతపురం అర్బన్, మే 28(ఆంధ్రజ్యోతి): చేనేతలకు ఉచితంగా విద్యుత్ అందించినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కడపలో జరిగిన మహానాడులో సీఎం చంద్రబాబును ఆయన కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీలో చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు చేనేతల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సామాన్య కార్యకర్తలకు గుర్తింపునిచ్చి పైకితీసుకురావడం ఒక్క టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు.

టీడీపీకి ఎంపీ అంబికా విరాళం


చెక్కు అందజేస్తున్న ఎంపీ

అనంతపురం అర్బన్, మే 28 (ఆంధ్రజ్యోతి): మహానాడును పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీకి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.లక్ష విరాళం అందించారు. బుధవారం కడపలో జరిగిన మహానాడు వేదికపై సీఎం చంద్రబాబుకు ఎంపీ అంబికా రూ.లక్ష చెక్కును అందజేశారు.

అర్హులైన పేదలకు ఇంటి పట్టాలివ్వాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

నార్పల,మే28(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు సీపీఐ నాయకులు బుధవారం నార్పలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలాలు కేటాయిస్తూ ఇంటి నిర్మాణానికి రూ, 4లక్షలు ఇస్తామని చెపాట్టరన్నారు. సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్2న రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాన్సన్‌బాబు, నాయకులు నారాయణస్వామి, టీ నారాయణ స్వామి, గంగాధర్, డీ చిన్నప్పయాదమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు


ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ముఖ్యమంత్రి

రాప్తాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప గడ్డలో ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కడప మహానాడులో బుదవారం పరిటాల సునీత జన్మదిన వేడుకలకు టీడీపీ నాయకులు తరలివచ్చారు. మహానాడు నేపథ్యంలో రెంబు రోజుల నుంచి ఎమ్మెల్యే అక్కడే ఉన్నారు. బుదవారం ఉదయం ముందుగా ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికలో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్నారు. ఆయనకు స్వీటు తినిపించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మహానాడు వేదికగా పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేదికలోనే కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు, మంత్రులు సవిత, అనిత, సంధ్యారాణి, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సహచర ఎమ్మెల్యేలు సునీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత పెద్ద కుటుంబాన్ని తనకు అందించినందుకు పరిటాల రవికి కృతజ్ఞతలు ఆమె తెలిపారు. అదే విదంగా రాప్తాడు నియోజకవర్గంతో పాటూ వివిద జిల్లాలకు చెందిన పరిటాల అభిమానులు వేలాది మంది తరలివచ్చి పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను టీడీపీ రాప్తాడు, అనంతపురం రూరల్ మండల నాయకులు కడపలో ఘనంగా నిర్వహించారు. మహానాడులో ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్ప గుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి, ఆత్మకూరు మండలకేంద్రాల్లో టీడీపీ స్థానిక నాయకులు, పరిటాల అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆత్మకూరులో అన్నదానం చేపట్టారు.


ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కురుబ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ




ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మన్నీల అల్లు గోపాల్, రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, అంజన్‌రెడ్డి, మస్తాన్

రోజూ యోగా చేయడం అలవర్చుకోండి

● యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్


యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

అనంతపురం క్లాక్‌టవర్, మే 28(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ రోజూ యోగా చేయడం అలవరచుకొని, సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన యోగాంధ్రలో భాగంగా బుధవారం స్థానిక కేవీఎస్ నగర్‌లో ఉన్న ఈశ్వరీయ బ్రహ్మకుమారి సేవాకేంద్రంలో యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జాయిం ట్ కలెక్టర్ శివ నారాయణశర్మ, డీఎంహెచ్ఓ ఈబీ దేవి, బ్రహ్మకుమారి శారద, సమూహం, ఆయుష్ అధికారులు రామ్‌కుమార్, భాస్కర్, వివేకానంద యోగా కేంద్రం అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, యోగా గురువులు ఆంజనేయులు, కృష్ణవేణి, దివాకర్, గురురాజా, త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్య సాధ్యమవుతుందని ఎంపీడీఓ యోగానందరెడ్డి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం స్థానిక మర్తాడు క్రాస్ వద్ద ఉన్న టీ కన్వెన్షన్ హాల్‌లో మండల స్థాయి అధికారులు యోగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ దామోదరమ్మ, ఏఓలు బాబాఫకృద్దీన్, సోమశేఖర్, ఏపీఎం మల్లికార్జునతోపాటు అన్ని శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


గార్లదిన్నెలో యోగా చేస్తున్న అధికారులు

మహానాడులో జిల్లా నాయకులు

కడపలో జరిగే మహానాడులో రెండో రోజు బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. పసుపు పండుగను తిలకించారు.

- అనంతపురం అర్బన్/బుక్కరాయసముద్రం


రెండోరోజు మహానాడులో ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, పర్వతనేని శ్రీధర్‌బాబు


మహానాడులో మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్‌తో జేసీ పవన్‌రెడ్డి


హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ తదితరులు


చంద్రబాబు చిత్రపటంతో సంగా తేజస్విని


మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, బల్లా పల్లవి, మాజీ మేయర్ స్వరూప తదితరులు


సీఎం చంద్రబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, రామలింగారెడ్డి



హాజరైన రాయల్ మురళి, పూల నాగరాజు, సింగవరం రవి, బాంబేడయింగ్ నాగన్న, బంగి నాగ


హాజరైన మాజీ కార్పొరేటర్ విజయశ్రీరెడ్డి, మార్కెట్ మహేష్, యశ్వంత్ రాయల్


ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిమెంట్ పోలన్న

'కుష్ఠుపై అపోహలను తొలగించండి'

అనంతపురం టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): కుష్టు వ్యాధి అతి సాధారణమైనదని, తొలిదశలోనే గుర్తించడంవల్ల అంగవైకల్యం నుంచి కాపాడవచ్చని జిల్లా కుష్టు నివారణాధికారి డాక్టరు అనుపమజేమ్స్ సూచించారు. జిల్లా కార్యాలయంలో బుధవారం నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కుష్టువ్యాధిపై ప్రజలలో అనేక అపోహలు ఉన్నాయని వాటిని తొలగించడానికి అవగాహన కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలోను ఉచితంగా మందులు, చికిత్స అందజేస్తున్నట్లు డాక్టర్ తెలిపారు.

పబ్లిక్ నోటీసు

శ్రీ సత్యసాయి జిల్లాకి చెందిన అనేక సర్వే నంబర్లలో ఉన్న డ్రై అగ్రికల్చర్ భూములను మా క్లయింట్ **TEQ గ్రీన్ పవర్ XVIII ప్రైవేట్ లిమిటెడ్, న్యూఢిల్లీ** వారు భూమి యజమానుల వద్ద నుండి లీజుకు తీసుకోవాలని భావిస్తున్నట్లు సాధారణ ప్రజలకు సమాచారం అందించారు. ఆ సమాచారం మేరకు కొందరు భూమి యజమానులు మా క్లాయింట్ వారికి భూములు లీజుకు ఇవ్వడానికి సమ్మతించారు. భూమి మరియు దాని యజమానుల వివరాలు షెడ్యూల్ పోర్షన్‌లో క్రింద పేర్కొనబడ్డాయి. ఈ క్రింద పేర్కొన్న యజమానులు వారు వారి షెడ్యూల్ ఆస్తులపై సంపూర్ణ యజమాన హక్కులు కలిగి సదరు భూములపై స్వాధీన అనుభవంతో ఉన్నారు.

ఏదైనా వ్యక్తి / ఆ సంస్థ / బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్, ప్రయోజనం, ఎస్టేట్, వాటా, డిమాండ్ లేదా మరియేతర హక్కు కలిగి ఉంటే లేదా సేల్, ఐటీటీ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీలు లేదా దానిలోని ఏదైనా భాగానికి సంబంధించి ఏదైనా స్వభావం కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే, మార్టిడి, అసైన్‌మెంట్, ఛార్జ్, దానము, ఒడంబడిక, ట్రస్ట్, లైసెన్స్, అద్దె, వాటా, ఉప-అద్దె, వారసత్వం, దావా, అనుమతి, లీజు, ఉప-లీజు, తాత్కాలిక హక్కు తనఖా, సదలింపు, రూపకల్పన, ట్విస్ట్, హైపోథికేషన్, భారాలు, స్వాధీనం అభివృద్ధి హక్కులు, పార్ట్ పెర్ఫార్మెన్స్‌లో స్వాధీనం, భాగస్వామ్యం, కుటుంబ ఏర్పాటు / సెటిల్‌మెంట్, లిస్ పెండెన్స్, ఏదైనా న్యాయస్థానం యొక్క డిక్రీ ఆర్డర్ లేదా ఎలాగైనా, చట్టం యొక్క ఆపరేషన్ ద్వారా లేదా మరేదైనా, మద్దతు పత్రాలతో పాటుగా తమ అభ్యంతరాలను దాఖలు చేయవలసి ఉంటుంది. ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు అభ్యంతరాలను ఈ క్రింద కనపరచిన చిరునామా నందు దాఖలు చేయడంలో విఫలమైతే, షెడ్యూల్‌లో లేదా దాని మీద లేదా దానికి సంబంధించి ఎలాంటి ప్రతికూల హక్కు, టైటిల్ ఆసక్తి, వాటా, దావా లేదా డిమాండ్ ఉండదని భావించబడుతుంది. ఆస్తి వివరములు.

షెడ్యూల్ ప్రాపర్టీలు (భూమి యొక్క వివరణ)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా, రామగిరి తాలూకా, పేరూరు గ్రామం మరియు మరింత ప్రత్యేకంగా క్రింద వివరించబడిన సుమారు 11.00 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్:

స. నెం	గ్రామం / మండలం / జిల్లా	ఖాతా నం.	Sy. సంఖ్య.	యజమాని పేరు	మొత్తం పరిధి (ఎకరాలు)
1.	పేరూరు/రామగిరి / శ్రీ సత్యసాయి		26-2A2	పి. వెంకటలక్ష్మి	5.0
2			26-2A1	పి. రాధాక్రిష్ణ	6.0
				మొత్తం	11.00

సం/- **ప్రతాప్ పోగులకొండ,** న్యాయవాది, 8-2-120/86/9.303,3వ అంతస్తు, 8-2-120/86/9.303,3వ అంతస్తు, GK టైమ్స్ స్క్వేర్, ఎదురుగా: పార్క్ హయత్ హోటల్ బంజారా హిల్స్, రోడ్ నెం 2, హైదరాబాద్- 500034, తెలంగాణ, మొబైల్ నెం : 9966807021, 7013212657
Email: vm305239@gmail.com, prataplawofficehyd@gmail.com


కడపలో బుధవారం జరిగిన టీడీపీ మహానాడులో సీఎం చంద్రబాబుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి


కార్యకర్తకు సెల్ఫీ ఇస్తున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


మంత్రి నారా లోకేశ్‌తో టీడీపీ నాయకుడు జేసీ పవన్‌రెడ్డి


సీనియర్ నాయకుడు, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి

పేదల దేవుడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే అమిలినేని


ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మే 28 (ఆంధ్రజ్యోతి): పేదల పాలిట దేవుడు ఎన్టీఆర్ అని, వారి సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కడపలోని మహానాడులో బుధవారం ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన సీఎంగా ఉన్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి, పేదల పాలిట దేవుడిలా నిలిచారన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజల నుంచి ఎన్టీఆర్ దూరమైనప్పటికీ, సేవలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఎమ్మెల్యే అశ్మిత్ ఘన నివాళి


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి, మే 28 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తాడిపత్రిలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీ స్థాపించి 42సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ పార్టీ కేడర్ చెక్కుచెదరకుండా ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ఎన్టీఆర్ యుగపురుషుడని, అలాంటి నాయకుడు భౌతికంగా దూరమయినా.. అందరి హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, హరినాథ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, చింబిలి వెంకటరమణ, జగన్నాథరెడ్డి, విజ్జి, మల్లికార్జున, నరేంద్రనాయుడు, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారందరూ కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి తరలివెళ్లారు.

తాగునీటి కోసం ఆందోళన

కూడేరు, మే 28(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో గత వారం రోజులుగా తాగునీటి సరఫరా కాకపోవడంతో ఆగ్రహించిన స్థానికులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. పెద్దఎత్తున ఖాళీ బిందెలతో వెళ్లి ఆందోళన చేశారు. తక్షణం నీటి సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కాలనీతోపాటు వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తనిఖీ

విడపనకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మద్యం దుకాణాన్ని ఉరవకొండ ఎక్సైజ్ సీఐ రవిచంద్ర బుధవారం తనిఖీ చేశారు. ఆ మద్యం దుకాణం వద్ద పర్మిట్‌రూం ఏర్పాటు చేయడంపై స్థానిక బీసీ కాలనీ వాసులు గత మంగళవారం వివిధ శాఖల అధికారులతో పాటు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. పర్మిట్ రూంలు ఏర్పాటు చేయడంతో మందుబాబులు రాత్రి పూట 11 నుంచి 12 వరకు అక్కడే ఉండి మద్యం సేవిస్తున్నారని, దీంతో స్థానికంగా నివాసం ఉండేవారు అసౌకర్యానికి గురవుతున్నారని వాపోయారు. దీంతో ఎక్సైజ్ సీఐ విడపనకల్లుకు చేరుకుని బీసీకాలనీ వాసులతో చర్చించారు. ఇక మీదట ఇక్కడ పర్మిట్ రూం లేకుండా చూస్తామన్నారు. అనంతరం మద్యం దుకాణం వద్దకు వెళ్లి ఇక్కడ మద్యం తాపించరాదన్నారు. పర్మిట్ రూంలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం షాపులోని రిక్డాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి

బొమ్మనహాళ్, మే 28(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర ఎగువ కాలువ లైనింగ్, వంతెన పనులు నాణ్యతగా ఉండాలి అని అనంతపురం క్వాలిటీ కంట్రోల్ ఈఈ రమేష్, డీఈఈ చంద్రశేఖర్ సూచించారు. కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ పరిధిలోని బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల పరిధిలో రూ. 28.05 కోట్ల వ్యయంతో 11 పనులు జరుగుతున్నాయి. వాటిని బుధవారం వారు పరిశీలించారు. 117-994 కి.మీ. వద్ద నాగలాపురం వంతెన, 115-167 కి.మీ. వద్ద మల్లికేతి, ఉద్దేహాళ్ వంతెన, 115 కి.మీ. నుంచి 130 కి.మీ. వరకు మధ్యలో జరుగుతున్న లైనింగ్ పనులు, 169-300 కి.మీ. వద్ద దర్గాహొన్నూరు వంతెన పనుల నాణ్యత పరిశీలించారు. పనులు నాణ్యతగా లేకపోతే చర్యలుంటాయని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. క్వాలిటీ కంట్రోల్ జేఈఈ రమాణారెడ్డి, ఓబులపతి, హెచ్చెల్సీ అల్తాఫ్ పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకులకు సన్మానం

గుంతకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): పార్టీ ఆవిర్భావం నుంచీ టీడీపీలో ఉన్న పలువురు సీనియర్ నాయకులను యాదవ ఫెడరేషన్ డైరెక్టర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 12వ వార్డులో బుధవారం ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న షెక్షావలి, గుర్రప్ప, లింగన్నను మస్తాన్ యాదవ్ శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. నాయకులు జీ లక్ష్మయ్య యాదవ్, వెంకటేశ్, రుద్రాక్షల వెంకటేశ్, నారాయణస్వామి, రుద్రమణి, రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడుకు పిలుపురాలేదు..

● టీడీపీ ఎంపీటీసీ ఆవేదన

విడపనకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి తమకు పిలుపు రాలేదని పొలికి ఎంపీటీసీ సభ్యురాలు తిమ్మక్క ఆవేదనచెందారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు ఉండగా 13 స్థానాలు వైసీపీ వారు ఉన్నారు. టీడీపీ నుంచి తిమ్మక్క ఒక్కరే గెలు పొందారు. ఆ ఒక్క ఎంపీటీసీ సభ్యురాలిని పార్టీ మండల నాయకులు గుర్తించలేదు. కనీసం మహానాడుకు కూడా పిలువలేదని బుధవారం ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంపీటీసీ సభ్యురాలితోపాటు ఆమె కుమారుడు హనుమంతరెడ్డి మహానాడుకు వెళ్లకుండా నిలిచి పోయారు. పార్టీలో కష్టపడే వారిని గుర్తించటం లేదని వారు వాపోయారు. మండల నాయకులు కనీసం పాస్‌లు కూడా ఇవ్వకుండా వెళ్లారంటూ ఆరోపించారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న బసంపల్లి గ్రామస్థులు

శెట్టూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి అనంత జిల్లాలో పేదలకు అనేక సేవలందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని మండలంలోని బసంపల్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టికి వినతిపత్రం అందించారు.

మహానాడుకు భారీగా తరలిన తమ్ముళ్లు


కూడేరు మండలం కమ్మూరు నుంచి బయలుదేరుతున్న తమ్ముళ్లు




మహానాడులో విడపనకల్లు, కణేకల్లు మండలాల నాయకులు

కూడేరు/బొమ్మనహాళ్/కణేకల్లు/విడపనకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు కూడేరు మండలం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. కమ్మూరు, రామచంద్రపురం, అరవకూరు, కొర్రకోడు, కరుట్లపల్లి, తదితర గ్రామాలను నుంచి వివిధ వాహనాల్లో తరలివెళ్లారు. అలాగే బొమ్మనహాళ్ మండల నాయకులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండు బస్సులు, 20 కార్లలో మహానాడుకు తరలివెళ్లారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు, కొత్తపల్లి మల్లికార్జున, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, స్టోర్ డీలర్ సంఘం మండల అధ్యక్షుడు పయ్యావుల మోహన్, పలువురు నాయకులు వెళ్లిన వారిలో ఉన్నారు. ఇక కణేకల్లు మండలంలోని పలు గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహానాడుకు వెళ్లారు. పార్టీ మండల కన్వీనర్ లాలెప్ప ఆధ్వర్యంలో నాయకులు బీటీ రమేష్, చంద్రశేఖర్‌గుప్తా, కురుబ నాగరాజు, మాబుసాబ్, చాంద్‌బాషా, శరభనగౌడ్, జిన్నబాబు తదితరులు తరలివెళ్లారు. అదేవిధంగా విడపనకల్లు మండలంలోని వివిధ గ్రామాల టీడీపీ నాయకులు మహానాడుకు తరలివెళ్లారు. వివిధ వాహనాల్లో తమ అనుచరగణంతో వెళ్లారు.

ప్రభుత్వాస్పత్రి నిర్వహణ అధ్వానం: సీపీఐ


ఆస్పత్రి మెడికల్ స్టోర్‌లో మందులను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

గుంతకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏదీ పద్ధతిగా జరగడం లేదని, అవకాశాలున్నా ఆసుపత్రిని అధ్వానంగా నిర్వహిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డీ జగదీశ్ పేర్కొన్నారు. స్థానిక రాయ్ సాహెబ్ మిడతల హంపయ్య ఏరియా ఆసుపత్రిని బుధవారం ఉదయం సీపీఐ నాయకులు సందర్శించారు. మందుల స్టోర్, ఎక్స్‌రే ప్లాంట్, వార్డులు డయాలసిస్ కేంద్రం, ఓపీలకు వెళ్లి అక్కడి వసతులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులను పంపిణీచేస్తున్నారని, వైద్యుల కొరత వేధిస్తోందని, వంద పడకలు ఉన్నా కేవలం 50 మాత్రమే ఉపయోగిస్తున్నారని, వాటిపై బెడ్‌షీట్లను కూడా మార్చడంలేదని, ఆసుపత్రి సిబ్బంది రోగుల నుంచి డబ్బులు దండుకుంటూ జేబులు నింపుకుంటున్నారని తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు నర్సింగ్ హోంలకు వెళ్లాలంటూ కమీషన్ల కోసం కొందరు పురిగొల్పుతున్నారన్నారు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుని ఆసుపత్రిలో వసతులు కల్పించాలంటూ సూపరింటెండెంటుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, మహేశ్, గోపీనాథ్, మహమ్మద్ గౌస్, రాయల్ రాము, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ పోస్టర్ల విడుదల


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవడానికి చలో విజయవాడ కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నామని, భారీ ఎత్తున ప్రభుత్వ ఉద్యోగులు తరలిరావాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలుకా అధ్యక్షుడు నాగరాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం చలో విజయవాడ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇదొక సరైన వేదిక అన్నారు. దాదాపు పది వేల మంది ఉద్యోగులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రతిప్రభుత్వ ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏపీజీఈఏ వైస్ ప్రెసిడెంట్‌లు దివ్య, ఉపేంద్ర, సెక్రటరీ గణేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్, కోశాధికారి నవీన్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

గుంతకల్లు టౌన్, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆ నలుగురు సేవా సమితి సభ్యులు బుధవారం అనాథ మహిళకు అంత్యక్రియలను నిర్వహించారు. కసాపురం రోడ్డు శివాలయం వద్ద ఉండే (48) ఏళ్ల వయసు గల అనాథ మహిళ ఆరోగ్యం బాగలేకపోతే మంగళవారం స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఆ నలుగురు సేవా సమితి సభ్యులు అనాథ మహిళ మృతదేహానికి పాత గుంతకల్లులోని శ్మశాన వాటికలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ప్రదీప్, రవీంద్ర, రాజు, రామాంజనేయులు, ఆటో వేణు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి

రాయదుర్గంరూరల్, మే 28(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరు సమావేశంలో మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతోందని, అయితే ఇంతవరకు సూపర్‌సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని అన్నారు. ఎన్నికల్లో చెప్పిన మేరకు తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. పథకాల అమలు చేయాలన్న డిమాండ్‌తో జూన్ రెండో తేదీన రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నరసింహులు, శేఖర్, అశోక్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

నవోదయ పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

కంబదూరు, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలో జవహర్ నవోదయ పాఠశాల ఏర్పాటుకు అనువైన భూమి కోసం రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలన చేశారు. ఆర్డీవో వసంత బాబు, తహసీల్దారు బాలకిషన్, సర్వేయర్లు బృందంగా ఏర్పడి చెన్నంపల్లి పరిసర ప్రాంతంలోని పలుచోట్ల భూములను పరిశీలించారు. ఈ ప్రాంతంలో చాలా చోట్ల ప్రభుత్వ భూములు ఉండడంతో పరిశీలన చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించినట్లు వారు తెలిపారు. స్థల పరిశీలన అనంతరం నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు చెప్పారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ఉరవకొండ, మే 28(ఆంధ్రజ్యోతి): యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపీడీఓ రవిప్రసాద్ సూచించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో బుధవారం వివిధ శాఖల అధికారులు ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక ఓ కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ఒత్తిళ్లను అధిగమించడానికి యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం అలవరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సతీష్, ఎంఈవో ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్, యోగా గురువు వెంకట్, టీడీపీ నాయకుడు ప్యారం కేశవానంద పాల్గొన్నారు.

● పామిడి: పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం, గ్రంథాలయంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు యోగాపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న, ఆయుష్ వైద్యాధికారి కృష్ణవేణి, గ్రంథాలయాధికారి వెంకటలక్ష్మి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

● యాడికి: మండలకేంద్రంలో యోగాడే నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు స్థానికుల చేత యోగసనాలు వేయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరరాజు, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంఈఓ కాశప్ప, ఏపీఓ రమేష్, ఏపీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● బొమ్మనహాళ్: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యోగా శిక్షణ తరగతులు కొనసాగించారు. ఉపాధ్యాయులు హాజరై యోగాపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మునివేలు, సర్వేయర్ రవితేజ, ఎంఈఓ మల్లికార్జున, ఆర్ఐ బాలాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. తహసీలార్ మాట్లాడుతు జూన్ 21న విశాఖపట్నం బీచ్ రోడ్డులో జరిగే యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.


యాడికిలో యోగా చేస్తున్న అధికారులు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

గుత్తి, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కర్నూలు రోడ్డులో గల కోళ్లఫారం సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక కోళ్లఫారానికి చెందిన కుళ్లాయప్ప రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఆటో ఢీకొంది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చోరీపై ఫిర్యాదు

గుత్తి, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జెండావీధిలో మహబుబ్‌బాషా అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. మూడు తులాల బంగారు ఆభరణాలు, రూ. 30వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను కుటుంబ సమేతంగా పది రోజల క్రితం హైదరాబాద్‌కు వెళ్లానని, తిరిగి బుధవారం వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలిపోయి ఉన్నాయని, బీరావాకూడా తెరచి ఉందని, అందులో చూడగా బంగారు నగలు, నగదు కనిపించలేదని బాధితుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

శెట్టూరు, మే 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కరిడిపల్లి గ్రామంలో గల పేకాట స్థావరంపై బుధవారం కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంఠ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేశారు. ఇందులో ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 26 వేల నగదు, 12 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఎక్కడైనా పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

మట్కాబీటర్లు..

పెద్దవడుగూరు: మండలకేంద్రంలోని చేనేతకాలనీ సమీపంలో బుధవారం ఇద్దరు మట్కాబీటర్లను అరెస్టు చేసి వారివద్ద నుంచి రూ.16500 నగదు, మట్కాచీటీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి ఇరువురు అరెస్ట్‌చేసి కేసు నమోదుచేసినట్లు చెప్పారు.

మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

యాడికి, మే28(ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్‌చేసి స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సంఘటన బుధవారం రాయలచెరువులో జరిగింది. మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి రాయలచెరువుకు వచ్చాడు. ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు గానీ జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులను చేతికి అందిన కట్టెలతో, రాళ్లతో కొడుతూ బెంబేలెత్తించాడు. గంటపాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చివరికి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు స్థానికుల సాయంతో మతిస్థిమితం లేని వ్యక్తిని పట్టుకొని ఆటోలో తీసుకెళ్లి ఊరిబయట వదిలివేశారు.

ప్లాట్‌ఫాం భవనం పరిశీలన

గుంతకల్లు, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వే స్టేషన్‌లోని 6-7వ నంబర్ల ప్లాట్‌ఫారాలపై ఉన్న పాత భవన సముదాయాన్ని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా బుధవారం పరిశీలించారు. ఈనెల 23వ తేదీన ప్లాట్‌ఫాం గోడ పెచ్చులు ఊడిపడి మణికంఠ అనే బాలుడు మృతిచెందిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో స్థానిక రైల్వేస్టేషన్ 6-7 ప్లాట్‌ఫారాలపై ఉన్న పాత భవన సముదాయాన్ని డీఆర్ఎం తనిఖీ చేశారు. కింద ఉన్న షాపులు, పై అంతస్తులో నిరుపయోగంగా ఉన్న గదుల పరిస్థితిని తిలకించారు. డీఆర్ఎం వెంట కన్‌స్ట్రక్షన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, స్టేషన్ మేనేజరు ఉన్నారు.

ఉపాధి పనులు..

పుట్లూరు, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని శనగలగూడూరు, తక్కళ్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీడీ పుల్లారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. సకాలంలో పనులు పూర్తిచేసుకొని ఇంటికి వెళ్లాలన్నారు. అనంతరం మస్టర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట ఇన్‌ఛార్జ్ ఏపీఓ నరేంద్ర, బీఎఫ్‌టీ రామాంజులరెడ్డి తదితరులు ఉన్నారు.


బెళుగుప్పలో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు


కళ్యాణదుర్గంలోని ప్రజావేదిక వద్ద కేక్ కట్ చేస్తున్న తెలుగు మహిళలు, నాయకులు


యాడికిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


గుత్తిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్


యల్లనూరులో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నాయకుల నివాళి


గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో జయంతి వేడుకలు

చిరస్మరణీయుడు ఎన్టీఆర్

● ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
● వక్తల పిలుపు ● ఊరూవాడా ఘనంగా జయంతి వేడుకలు

ఆంధ్రజ్యోతి, (న్యూస్‌నెట్‌వర్క్): టీడీపీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని వక్తలు కొనియాడారు. ఆయన 102వ జయంతి వేడుకలను బుధవారం గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లోని అన్ని పట్టణాలు, మండలకేంద్రాలతో పాటు గ్రామాల్లో సైతం ఘనంగా నిర్వహించారు. అందులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారన్నారు. టీడీపీని స్థాపించి బడుగులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. అలాగే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన అందించిన సేవలు ఎనలేనివన్నారు. సినీ రంగంలోనూ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అన్నివర్గాల ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరారు. ఇక పలు కార్యాలయాల్లోనూ అధికారులు ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు.


కంబదూరులో తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల నివాళి..


శెట్టూరు ఎంపీడీఓ కార్యాలయంలో..


కుందుర్పి ఎంపీడీఓ కార్యాలయంలో..


గుత్తి ఎంపీడీఓ కార్యాలయంలో..


ఉరవకొండలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


పామిడిలో విగ్రహం వద్ద తహసీల్దార్, ఎంపీడీఓ నివాళి


విడపనకల్లు మండలం ఆర్ కొట్టాలలో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు


రాయదుర్గంలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్లు శిల్ప


రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు


డి హీరేహాళ్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న యువకులు